ChimataMusic.com

# ఓ కోయిలా.. ఓ కోయిలా..

**చిత్రం**: **ఇదా లోకం**? (1973)

**పాడినవారు**: S P **బాలు**, P **సుశీల**

**గీత రచయిత**: ??

**సంగీతం**: **చక్రవర్తి**

---

## పల్లవి:

ఓ కోయిలా.. ఓ కోయిలా..

రమ్మన్న రామచిలక బొమ్మలాగ పులకదు పలకదు..

ఓ కోయిలా.. ఎందుకే కోయిలా??

ఓ కోయిలా..

రమ్మన్న చిన్నవాడు కళ్ళైన కదపడు మెదపడు..

ఓ కోయిలా.. ఎందుకే కోయిలా??

## చరణం 1:

కొత్తగా.. ఒక కోరిక పుట్టింది..

మెత్తగా.. అది కలవరపెట్టింది..

ఊ హు హు హూ.. లా లా ల లా..

కొత్తగా ఒక కోరిక పుట్టింది.. మెత్తగా అది కలవరపెట్టింది!!

దయలేని పెదవుల పరదాలలో..

దయలేని పెదవుల పరదాలలో..

అది దాగుడుమూతలు ఆడుతుంది.. దాటి రాలేనంటుంది!!

ఆ ఆ ఆ ఆ..

ఓ కోయిలా.. ఎందుకే కోయిలా??

**<u>చరణం 2:</u>**

వెచ్చగా.. తాకాలని వుంది..

వెన్నలా.. కరగాలని వుంది

ఊ హు హు హూ.. లా లా ల లా..

వెచ్చగా తాకాలని వుంది..వెన్నలా కరగాలని వుంది!!

తొలిముద్దు కాజేసి.. వలపే పల్లవి చేసి..

తొలిముద్దు కాజేసి.. వలపే పల్లవి చేసి..

బ్రతుకంతా పాడాలని ఉంది.. పాటగా బ్రతకాలని ఉంది!!

ఆ ఆ ఆ ఆ!!

ఓ కోయిలా..

రమ్మన్న రామచిలక బొమ్మలాగ వులకదు పలకదు..

ఓ కోయిలా.. ఎందుకే కోయిలా??

ఎందుకే కోయిలా?? ఎందుకే కోయిలా??